https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12
బుధవారం అగస్టు 23 2023
https://vijayamdaily.com





# ఇదేం విచిత్రమో..?

## జిల్లా ఉద్దండులకు నో టిక్కెట్

## తుమ్మల, జలగంకు మొండిచెయ్యి

- బీజేపీ వైపు జలగం చూపు
- కాంగ్రెస్‌లోకి వెళ్లాలని తుమ్మలపై ఒత్తిడి
- మౌనం వహిస్తున్న ఇద్దరు బడా నేతలు
- ఖమ్మం రూరల్‌లో అత్యవసర సమావేశన తుమ్మల వర్గీయులు
- హైదరాబాద్ నుంచి కొత్తగూడెం బయలుదేరనున్న జలగం
- రంగంలోకి దిగిన ట్రబుల్ షూటర్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కీలక నాయకులు, ఒక రకంగా చెప్పాలంటే రాజకీయ ఉద్దండులు.. అభివద్ధి ప్రధాతగా పేరుగాంచి, అనేక దఫాలుగా మంత్రిగా పనిచేసిన వ్యక్తి ఒకరైతే, మరోకరు ఖమ్మం జిల్లా పేరు ఖండాంతరాలను దాటించిన మరో మహానాయకుడి కుమారుడు.. సీనియర్ ఎమ్మెల్యేలే. అంతే కాదు ఇద్దరు సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన వారే కావడం, సత్తుపల్లి శాసనసభ్యులుగా పనిచేసినవారు, ఆ ఇద్దరు దశాబ్దం పాటు వేరువేరు పార్టీల నుంచి ఎన్నికల్లో పోటీ పడిన వారే. ఇద్దరికి ఖమ్మం జిల్లాలో జనబలం ఉంది. రాజకీయాలను శాసించే స్థాయి కల్గిన నాయకులు. అలాంటి ఇద్దరు బడా నేతలను సీఎం కేసీఆర్ పక్కన పెట్టేశారు. వారికి టిక్కెట్ ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో సంచలనంగా మారింది. అంతే కాదు ఇటీవలే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన జనబలం కల్గిన నాయకుడు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన నాయకుడు కావడం గమనర్హం. పూర్తి వివరాల్లోకి వెళ్తే

2లో..



# మీరే నా బలం.. బలగం

- నా పెద్ద కుటుంబం పార్టీ సభ్యులే
- ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చి.. మంత్రిని చేసింది మీరే..
- మీ రుణం తీర్చలేనిది..
- గులాబీ జెండా మనకు అండ
- రెండవ సారి పార్టీ తరుపున అవకాశం కల్పించిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు
- ప్రజల కోసమే పనిచేస్తా..అభివద్దిని చూసి ఓట్లేయండి
- కార్యకర్తల సమావేశంలో స్పష్టం చేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం నియోజకవర్గ ప్రజలు నా బలం.. బీఆర్ఎస్ కార్యకర్తలే నా బలగమని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఖమ్మం వీడీవోస్ కాలని లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో

3లో..



# రాములన్న డకౌట్

## ఆయన బాట ఎటువైపు..?

- అంతర్మథనంలో పడిన రాములు నాయక్, ఆయన వర్గీయులు
- కాంగ్రెస్ టిక్కెట్ కోసం ప్రయత్నం..?
- రాములన్నపై గురిపెట్టిన బీజేపీ..?
- హైదరాబాద్‌లో మకాం వేసిన రాములన్న
- రేపు వైరాలో అత్యవసర సమావేశం.. తాడోపేడో తెల్చేస్తారా..?

(ఖమ్మం, వైరా-విజయంన్యూస్)

వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాములు నాయక్‌కు టిక్కెట్ విషయంలో భంగపాటు తప్పలేదు.. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల్లో సత్తాచాటిన రాములు నాయక్, సీఎం కేసీఆర్ వద్ద మాత్రం తన సత్తాను చాటలేకపోయారు. దీంతో సీఎం కేసీఆర్ మాజీ ఎమ్మెల్యే వైపు యూటర్న్ కావాల్సి వచ్చింది.. ఫలితంగా ఎమ్మెల్యే రేసులో డకౌట్ కాగా, మాజీ ఎమ్మెల్యే నాటౌట్‌గా మిగిలిపోయారు. దీంతో మదన్ లాల్ వర్గీయులు సంబరాల్లో మునిగిపోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే శ్రావణ సోమవారం సీఎం కేసీఆర్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందస్తుగానే అభ్యర్థులను ప్రకటించి రాష్ట్రంలోనే ఎన్నికల శంఖారావాన్ని పూరించిన సీఎం కేసీఆర్ కొన్ని చోట్ల మాత్రమే

# ఇదేం విచిత్రమో..?

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ మరోసారి సంచలన ప్రకటన చేసింది. ఎవరు ఊహించని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 115 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. కేవలం 7స్థానాల్లో మార్పులు జరగ్గా, 4 స్థానాలను మాత్రమే పెండింగ్ లో పెట్టారు. అయితే రాష్ట్రంలోనే అత్యంత కీలకంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10కి పది స్థానాలను ప్రకటించడం జరిగింది. అందులో వైరా నియోజకవర్గంను మాత్రమే మార్చిన సీఎం కేసీఆర్ మిగిలిన 9 స్థానాల్లో సిట్టింగ్ లకే టిక్కెట్లను ప్రకటించారు. అయితే ఇప్పటి వరకు టిక్కెట్ అశీస్తూ పార్టీలో కొనసాగిన సీనియర్ నాయకులు సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంకట్రావ్ లకు సీఎం కేసీఆర్ మొండిచెయ్యి చూపించారు. పాలేరు నియోజకవర్గ టిక్కెట్ ను ఆశించిన తుమ్మల నాగేశ్వరావు, కొత్తగూడెం టిక్కెట్ ఆశించిన జలగం వెంకట్రావ్ కు టిక్కెట్ల విషయంలో భంగపాటు తప్పలేదు. సోమవారం ప్రకటించిన టిక్కెట్ల జాబితాలో వారి పేర్లు రాలేదు. అంతేకాకుండా కనీసం వారి గురించి పట్టించుకోకపోవడం గమనర్హం.

## తుమ్మల దారేటు..?

సీఎం కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు, తెలుగుదేశం పార్టీలో కలిసి పనిచేసిన తుమ్మల నాగేశ్వరరావుకు సీఎం కేసీఆర్ మరోసారి నిరాశపరిచారు. 2014 ఎన్నికల్లో ఖమ్మం నుంచి ఓటమి చెందిన తుమ్మల నాగేశ్వరరావును పిలిచి పార్టీలో చేర్చుకున్న సీఎం కేసీఆర్, ఆ తరువాత మంత్రి పదవిని అందించి, పాలేరు ఉప ఎన్నికల్లో టిక్కెట్ ఇచ్చి గెలిపించే విధంగా ప్రయత్నం చేశారు. కేబినెట్ లో సీఎం తరువాత సీఎం అన్నంతగా సమప్రాతినిధ్యం కల్పించిన సీఎం కేసీఆర్, 2018 అసెంబ్లీ ఎన్నికల తరువాత తుమ్మల నాగేశ్వరరావు ఓటమిని తట్టుకోలేకపోయారు. ఆయనను మన పార్టీ వారే ఓడించారని బహిరంగంగా చెప్పిన సీఎం కేసీఆర్ ఆ తరువాత పక్కన పెట్టుకుని తిరిగారు. అయితే కందాళ ఉపేందర్ రెడ్డి బీఆర్ఎస్ లో చేరిన తరువాత మారిన రాజకీయ పరిణామాలు తుమ్మల నాగేశ్వరరావును బీఆర్ఎస్ కు దూరం చేసేలా కనిపించాయి. తుమ్మల సంగతి నేను చూసుకుంటాను, సమ ప్రాధాన్యత కల్పిస్తాను అంటూ నాన్చుకుంటూ ఊరించుకుంటూ వచ్చిన సీఎం కేసీఆర్ ఆ తరువాత ఎమ్మెల్సీ, రాజ్యసభ సభ్యుల ఎంపికలో ఇదిగో, అదిగో అంటూ ఊరించారే తప్ప అవకాశం కల్పించలేదు. ఈ సందర్భంలో పార్టీ మారతారని ప్రచారం జరిగిన నేపథ్యంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆ ప్రచారాలను ఖండించుకుంటూ వచ్చాడు. పార్టీ మారే యోచనలేదని, సీఎం కేసీఆర్ తోనే ఉంటానని చెప్పారు. అలాంటి తుమ్మల నాగేశ్వరరావును సీఎం కేసీఆర్ మర్చిపోయారు. కనీసం పట్టించుకోలేదు. సీట్ల కేటాయింపు విషయంలో తనతో చర్చించకుండానే ప్రకటన చేసినట్లు తెలుస్తోంది. జిల్లా నేతలు ఆయన ప్రస్తావన తెచ్చినప్పుడు ఆయన సంగతి నేను చూసుకుంటానని చెప్పిన సీఎం కేసీఆర్ కీలక నేతకు టికెట్ నిరాకరించడం చర్చనీయాంశంగా మారింది . పైగా గతంలో కాంగ్రెస్ నుంచి గెలిచి బీఆర్ఎస్ లో చేరిన కందాల ఉపేందర్ రెడ్డికి టికెట్ ఇవ్వడంతో తుమ్మల వర్గీయులు రగిలి పోతున్నారు. తమకు అవమానం జరిగిన తర్వాత గులాబీ పార్టీలో ఎందుకు ఉండాలని ఆయనపై వత్తిడి తెస్తున్నారు. పార్టీ ఏదైనా ఎట్టి పరిస్థితిల్లో పాలేరు నుంచి పోటీచేసిన సత్తా చాటాలని కోరుతున్నారు. దీంతో ఆయన తన ముఖ్య అనుచరులతో హైద్రాబాద్ లోని తన నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో జిల్లా నేతలే కాకుండా ఆయనకు స్నేహితులుగా ఉన్న పలువురు ముఖ్యనేతలు హాజరైనట్లు సమాచారం. దీనిలో వివిధ అంశాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తుంది. దీంతో కీలకమైన నిర్ణయం తీసుకునే దిశగా తుమ్మల ఆలోచనలు చేస్తున్నారని సమాచారం. జిల్లా ఎన్నికల భద్యతలను తీసుకుంటే ప్రయోజనం లేకపోగా అప్రతిష్టను మూటగట్టుకోవాల్సి వస్తుందని తుమ్మలను ఆయన అనుచరులు హెచ్చరిస్తున్నారు %ొ% 2018 ఎన్నికల్లో తుమ్మల ఓటమికి కారణాలు తెలిసిన సీఎం కేసీఆర్ ఈసారి ఎన్నికల్లో సరైన నిర్ణయం తీసుకుంటారని అనుకున్నప్పటికీ అదిజరగలేదు పైగా సీనియర్ నేతకు అవమానం జరిగినట్లుగా భావిస్తున్నారు ..ఫలితంగా తుమ్మల అడుగులపై ఆసక్తి నెలకొన్నది.

## తుమ్మలపై తీవ్ర ఒత్తిడి

తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మారాలని ఆయన అనుచరులు తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నట్ల తెలుస్తోంది. టిక్కెట్ రాకపోవడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న తుమ్మల అనుచరులు, అభిమానులు హైదరాబాద్ కు బయలుదేరారు. ఆయన్ను కలిసి తాడోపేడో తెల్చుకుందామని బయలుదేరి వెళ్లిన నాయకులు, కార్యకర్తలు తుమ్మలను కలిసి తీవ్ర ఒత్తిడి చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.. అలాగే పాలేరు నియోజకవర్గానికి చెందిన తుమ్మల వర్గీయులు అత్యవసర సమావేశం నిర్వహించగా, సుమారు 500మందికి పైగా హాజరైయ్యారు. అందరు ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నారు. తుమ్మల నాగేశ్వరరావు తక్షణమే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాలని, కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని లేకుంటే తలోదారి చూసుకోవాల్సి వస్తుందని మాట్లాడినట్లుగా తెలుస్తోంది.. ఇంకా నాన్చుడు దోరణి పనికిరాదని తెల్చిచెప్పినట్లుగా సమాచారం. అయితే నాయకులు మాత్రం మీడియాతో మాట్లాడకుండా వెళ్లిపోయారు.

## జలగం దారేటు..?

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్ కు పరువు నిలబెట్టిన నాయకుడు జలగం వెంకట్రావ్. మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడైన జలగం వెంకట్రావ్ సత్తుపల్లి, కొత్తగూడెం ఎమ్మెల్యేగా పనిచేశారు. తండ్రితో పాటు కొడుకు కూడా జిల్లాలో మంచి పేరు ఉంది. ఇప్పటికి జలగం కుటుంబం అంటే జిల్లా ప్రజలకు ఎనలేని గౌరవం ఉంటుంది. అందులో భాగంగానే 2014లో రాష్ట్ర వ్యాప్తంగా ఒకవిధమైన ఫలితాలు వస్తే, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అందుకు భిన్నమైన ఫలితాలు వచ్చాయి. కొత్తగూడెం నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి బరిలో నిలిచిన జలగం వెంకట్రావ్ విజయం సాధించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఆయన ఒక్కరు మినహా ఎవరికి డిపాజిట్లు దక్కలేదు. దీంతో జలగం వెంకట్రావ్ కు మంత్రి పదవి ఖాయం అని అనుకున్నారు. కానీ కులప్రాతినిధ్యంలో తుమ్మల నాగేశ్వరరావుకు మంత్రి పదవిని ఇవ్వాల్సి వచ్చింది.. అప్పుడు అవమానంగా భావించిన జలగం వెంకట్రావ్ కు మంత్రి హారీష్ రావు నచ్చజెప్పారు. ఆ తరువాత 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేయగా స్వల్ప తేడాతో ఓటమి చెందారు. వెంటనే హైకోర్టును ఆశ్రయించిన జలగం వెంకట్రావ్ కు నాలుగున్నరేళ్ల తరువాత అనుకూల తీర్పు వచ్చిన నిరాశగానే మిగిలింది. అయితే వనమా వెంకటేశ్వరరావు పార్టీలో చేరిన అనంతరం వెంకట్రావ్ ను పార్టీలో పట్టించుకునే నాథుడే కరువైయ్యారు. పార్టీ అనేక రకాలుగా అవమానాలకు గురిచేసింది. అయినప్పటికి పార్టీని అంటిబెట్టుకున్న జలగం వెంకట్రావ్ కు సీఎం కేసీఆర్ టిక్కెట్ విషయంలో మొండి చెయ్యి చూపించారు. దీంతో ఆయన వర్గీయులు రగిలిపోతున్నారు. ఎట్టిపరిస్థితుల్లో కొత్తగూడెం నుంచి పోటీ చేయాలని, తమ ప్రతాపాన్ని నిరూపించాల్సిన అవసరం ఎంతైన ఉందని జలగం వెంకట్రావ్ పై అభిమానులు, అనుచరులు ఒత్తిడి తీసుకోస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లో ఉండగా బుధవారం ఉదయం నాటికి ఆయన కొత్తగూడెం చేరుకుని కార్యకర్తలతో మాట్లాడే అవకాశం ఉంది. అయితే కార్యకర్తలందరు కాంగ్రెస్ కు వెళ్లాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తోంది. మరీ ఆయన ఎలాంటి అడుగులు వేస్తారో వేచి చూడాల్సిందే..?

## బీజేపీ కా..? కాంగ్రెస్ కా..?

కొత్తగూడెం నియోజకవర్గంలో మరోసారి పోటీ చేయాలని భావించిన జలగం వెంకట్రావ్ కు బీఆర్ఎస్ టిక్కెట్ రాకపోవడంతో ఆయన మరో దారి చూసుకునే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. ఆయన అనచురులందరు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లాలని చెబుతుండగా, ఆయన మాత్రం బీజేపీలోకి వెళ్లే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే బీజేపీ నేతలు జలగం వెంకట్రావ్ కు టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే తో పాటు జిల్లా అధ్యక్ష పదవి ఇస్తామని, ప్రభుత్వం వస్తే మంత్రి పదవి ఇస్తామని హామినిచ్చినట్లు తెలుస్తోంది. దీంతో జలగం వెంకట్రావ్ కూడా సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది.

## రంగంలోకి దిగిన మంత్రి హారీష్ రావు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో టిక్కెట్లు దక్కని నాయకులను బుజ్జగించేందుకు సీఎం కేసీఆర్ మంత్రి హారీష్ రావుకు బాధ్యతలను అప్పగించినట్లు తెలుస్తోంది. తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంకట్రావ్ లతో పాటు భద్రాచలంలోని బుచ్చయ్య, వైరాలో రాములు నాయక్ లతో మాట్లాడి సర్ది చెప్పాలని సీఎం ఆదేశించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే రంగంలోకి దిగిన మంత్రి హారీష్ రావు, తుమ్మల నాగేశ్వరరావు, జలగం వెంకట్రావ్, బుచ్చయ్యలతో ఫోన్లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఎంపీ సీటు ,జిల్లా బాధ్యతల ప్రతిపాదన చేస్తున్నట్లు తెలుస్తోంది. తుమ్మలకు ఎంపీ సీటు, జలగం వెంకట్రావ్ కు ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగిస్తామని, బుచ్చయ్య కార్పోరేషన్ చైర్మన్ లేదంటే జడ్పీచైర్మన్ అవకాశం కల్పిస్తామని చెప్పినట్లుగా తెలుస్తోంది. రాములు నాయక్ కు మంచి పదవి ఇస్తూనే ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామని మంత్రి హారీష్ రావు బుజ్జగిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే అనేక అవమానాలు, మాటలను ఎదుర్కోన్న నాయకులు కేసీఆర్ మాటలు నమ్మడానికి వీల్లేదని అందువల్ల పోటీచేయడంపై వెనక్కు తగ్గవద్దని డిమాండ్ చేస్తున్నట్లు తెలస్తోంది.

## మా సమస్యల పరిష్కారానికి తక్షణ కృషి చేయండి

**– జిల్లా పరిషత్ చైర్మన్, మధిర ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజుకు జర్నలిస్టుల వినతి**

**(మధిర–విజయంన్యూస్)**

సుదీర్ఘకాలంగా అమలు గాని హామీలుగా నియోజకవర్గంలో మిగిలిపోయిన జర్నలిస్టుల సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మధిర టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజుకు టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామోజు యోగేష్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. మధిరలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం అనంతరం ఆయనను రానున్న ఎన్నికల్లో మధిర నియోజకవర్గ శాసనసభ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించడం పట్ల తొలుత అభినందనలు తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నియోజకవర్గ కేంద్రాల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందజేయడం జరిగిందని అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలైన దళిత బంధు బీసీబంధు మైనార్టీ బంధు లతో పాటు గృహలక్ష్మి పథకంలో అర్హులైన జర్నలిస్టులందరికి ప్రాధాన్యతను కల్పించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన జిల్లా కేంద్రంతో పాటు ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల పరిధిలో జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ను పంపిణీ చేసేందుకు సీఎం కేసీఆర్ గతంలో, సోమవారం మౌఖిక0గా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నేతృత్వంలో ఇప్పటికే జిల్లా కేంద్రంలో ఇళ్ల స్థలాల పంపిణీకి కార్యచరణ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే మధిర నియోజకవర్గంలోని అర్హులైన జర్నలిస్టులు అందరికీ న్యాయం చేసేలా తన వంతు బాధ్యతగా కృషి జరుగుతుందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పాగి బాలస్వామి, తమ్మారపు బ్రహ్మం, ఏబీఎన్ లక్ష్మణ్ కిషోర్ రామ్ గంగాధర్, మువ్వా రామకృష్ణ, సూర్య సీతారాములు,పసుపులేటి శీను,మనం అరుణ్ శ్రీధర్, మధుబాబు, దుబాసి రాజేష్,గణేష్, పల్లపోతు ప్రసాద్, శ్యాం బాబు లతోపాటు పలువురు ఉన్నారు.



# మీరే నా బలం..బలగం



ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ..నాకంటూ ఉన్న పెద్ద కుటుంబం నా పార్టీ సభ్యులేనని అన్నారు. రెండవ సారి బీఆర్ఎస్ పార్టీ నుంచి టిక్కెట్ ఇచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కి, రాష్ట్ర మంత్రి కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు. నన్ను ఇంతలా ఆదరించే అభిమానం ప్రేమ ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. మీరేనా బలగంమని అన్నారు. నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉండటానికి మీరే కారణమని, మీ రుణం తీర్చలేనిదన్నారు. ఖమ్మం నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నామన్నారు. ఖమ్మం ఎన్నికల సభలో పువ్వాడ అజయ్ ను గెలిపించండి మిమ్మల్ని పువ్వుల్లో పెట్టుకుని చుసుకుంటాడు అని ముఖ్యమంత్రి కేసీఅర్ చెప్పిన విధంగానే ఖమ్మం ప్రజల్ని పువ్వుల్లో పెట్టుకుని చూసుకున్నారని అన్నారు. గడచిన రెండు ఎన్నికల్లో ఏటికి ఎదురీది నన్ను రెండుసార్లు గెలుపించుకున్నరని అన్నారు. అది నేను ఎప్పుడూ మరిచిపోలేనని అన్నారు. మీరు పడ్డ కష్టం నాకు తెలుసు.. రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు రావడం కేవలం మీ వల్లే.. మీరు నన్ను రెండు సార్లు గెలిపించడం వల్లనే నేను మంత్రినైయ్యానని అన్నారు. నా చేతుల్లో మంత్ర దండం ఉంది అంటే అది మీ చేతుల్లో ఉన్నట్టేనని, అది కేవలం అభివృద్ధి కోసమే పని చేశానని,.. కడుపు కట్టుకుని పనిచేశానని అన్నారు. నేడు ప్రజలు మన వెంట ఉన్నారు అంటే అది కేవలం మనం చేసిన అభివృద్ధి, మన నిజాయితీ, నమ్మకమేనని అన్నారు. మన నిబద్దత అదే మన అస్థి అని స్పష్టం చేశారు.

ఖమ్మం ప్రజలు ఎప్పుడూ అజయ్ అన్న ను గెలిపించాలని సిద్దంగా ఉన్నారని, ఎన్నికలు ఎప్పుడోస్తాయా, కారు గుర్తుపై ఓటేసి భారీ మెజారిటీ ఇచ్చేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు.

### హ్యాట్రిక్ కొట్టాలంటే క్షేత్ర స్థాయిలో పనిచేయాలి

రాబోయే ఎన్నికల్లో మళ్ళీ గెలిచి మనం హ్యాట్రిక్ కొట్టాలంటే, అందుకు కార్యకర్తలందరు క్షేత్ర స్థాయిలో ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. నేటి నుండి ఎన్నికలకు కచ్చితంగా 100 రోజులు ఉన్నాయని, మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు తతెలియచెప్పాలన్నారు. ఖమ్మంలో పార్టీ గెలుపు బాధ్యత మీదేనని, మంత్రిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో మన బీఆర్ఎస్ అభ్యర్థుల తరుపున ప్రచారం చేయాల్సి ఉందన్నారు. అది దృష్టిలో పెట్టుకుని నడుం కట్టాలన్నారు. కేవలం మనం చేసిన అభివృద్ధిని చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇప్పటి వరకు మనం గర్వంగా తల ఎత్తుకుని నడిచామని, భవిష్యత్ లో మళ్ళీ అదే విధంగా తిరగాలంటే బీఆర్ఎస్ పార్టీనే గెలిపించుకోవాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. నాకు ఖమ్మం నియోజకవర్గం టికెట్ కేటాయించినందుకు పార్టీ అధ్యక్షుడు కేసీఅర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ కి, మంత్రి హరీష్ రావుకి మరో సారి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

### ఖమ్మంలో ఏదో చేస్తా అన్నరు.. ఈకను కూడా పీకారా..?

కొందరు బీఆర్ఎస్ పార్టీని వీడి ఎన్నో అవాక్కులు చవాక్కులు పేలారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ఉద్దేశించి ఆరోపించారు. నాతోపాటు ఖమ్మం జిల్లా నుండి, ఖమ్మం నియోజకవర్గం నుండి ఎంత మందిని తీసుకుపోతానో చూడండి అంటూ సవాల్ చేసిన వారు ఎక్కడున్నారని, కనీసం ఈక ను కూడా పికలేకపోయారు యద్దేవా చేశారు. ప్రజల కోసం పనిచేసే నాయకులం కాబట్టే మాతో ఉన్నారని, మిమ్మల్ని నమ్ముకున్న నాయకులే మిమ్మల్ని ముంచేసి బీఆర్ఎస్ లో చేరుతున్నారని అన్నారు. మీరు పైసల కోసం, పదవుల కోసం పార్టీలు మారుతుంటే ఒకరోజు కాకుంటే మరోకరోజైనా తెల్వదా..? అని ప్రశ్నించారు. ప్రజలందరు ఆలోచించాలని, ప్రజల సంక్షేమాన్ని అభివద్ది గురించి ఆలోచించే బీఆర్ఎస్ పార్టీని వీడే నాయకులు ఎందుకు వెళ్తున్నారో తెలుసుకోవాలన్నారు. ఎవరో ఒకరిద్దరు కార్యకర్తలు పార్టీనీ వీడే వాళ్లు ఉంటే ఆలోచించాలని, పార్టీ అంటే అద్భుత అవకాశమని.. గులాబీ జెండా మనకు అండగా ఉంటుందన్నారు. అన్ని ఒక్కసారే రాలేవని, మనం చేసే పనులను భట్టి పార్టీలో అవకాశాలు వస్తాయన్నారు. అందరు కష్టపడి పనిచేస్తే కచ్చితంగా పనిచేసేవారికి మంచి అవకాశాలిస్తామన్నారు.

# రాములన్న డకౌట్..

(మొదటిపేజీ తరువాయి..)

సిట్టింగ్ లను మార్చేశారు. అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా పది స్థానాల్లో 9 స్థానాలకు సిట్టింగలను నియమించగా, కేవలం ఒకే ఒక్క నియోజకవర్గంలో సిట్టింగ్ కు అవకాశం కల్పించలేదు. వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాములు నాయక్ కు టిక్కెట్ ఇవ్వకుండా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కు టిక్కెట్ ను ప్రకటించడం పై ఖమ్మం జిల్లాలో అసక్తి నెలకొంది. రాములు నాయక్ 2018 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ పై విజయం సాధించారు. ఆ తరువాత నెల రోజుల వ్యవధిలోనే టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఐదేళ్ల పాటు పాలించిన రాములు నాయక్ తన పాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని, ప్రజల పట్ల విశ్వాసంగా లేడని, తన తనయుడి మొత్తం నడిపించినట్లుగా సీఎం కేసీఆర్ చేసిన సర్వేలో తేలినట్లు సమాచారం. రాములు నాయక్ కు ప్రజల నుంచి భారీగా మైనస్ పాయింట్లు రావడంతో ఆయన్ను మార్చాలని నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. వైరాలో రాములు నాయక్ తో పాటు మదన్ లాల్, బానోతు చంద్రావతి పోటీ పడగా, సీఎం కేసీఆర్ మదన్ లాల్ వైపు అసక్తి కనబర్చారు. దీంతో మదన్ లాల్ 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా రేసులో ఉండబోతున్నారు. దీంతో మదన్ లాల్ వర్గీయులు సంబరాలు చేసుకుంటున్నారు.

### హైదరాబాద్‌లోనే మకాం వేసిన రాములు నాయక్

రెండు రోజుల క్రితమే వైరానియోజకవర్గ బీఆర్ఎస్ టిక్కెట్ మదన్ లాల్ కు వస్తుందనే ప్రచారం జోరుగా సాగింది. ప్రకటన సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టింది.. దీంతో సమాచారం అందుకున్న రాములు నాయక్, ఆయన కుమారుడు హైదరాబాద్‌కు వెళ్లి అధినేతను, మంత్రులు కేటీఆర్, హారీష్ రావులను కాకా పట్టే ప్రయత్నం చేశారు. వారిని కలిసేందుకు ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. చివరికి ఎమ్మెల్సీ కవితను కలిసి తమ గోడును విన్నించుకున్నారు. అయినప్పటికి వారి చర్చలు విఫలమైయ్యాయి. కాగా టిక్కెట్ దక్కని రాములు నాయక్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతారానేది ప్రస్తుతం అసక్తికరంగా మారింది. ఇప్పటికే రాములు నాయక్ అభిమానులు, పార్టీ నాయకులు, అనుచరులు అత్యవసర సమావేశం అవుతున్నారు. మంగళవారం ఉదయం 10గంటలకు వైరాలో రాములు నాయక్ అనుచరులు, అభిమానులు సమావేశం అవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది.

### ఇండిపెండింట్‌గా రేసులో..?

ఎమ్మెల్యే రాములు నాయక్ తన బలాన్ని మరోసారి నిరూపించుకునే పనిలో పడ్డారు. టిక్కెట్ కోసం హైదరాబాద్ వెళ్లిన తండ్రి కొడుకులకు టిక్కెట్ దక్కకపోవడంతో నిరాశ చెందిన వారు సీఎం కేసీఆర్‌పై యుద్ధం ప్రకటించే అవకాశం ఉంది. 2018 ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన రాములు నాయక్ మరోసారి ఇండిపెండింట్ గా బరిలో నిలిచే అవకాశం ఉంది. అయితే అప్పటి వరకు రాములు నాయక్ కాంగ్రెస్ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లుగ తెలిసింది. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కను కలిసే ప్రయత్నం చేస్తున్నట్లుగా సమాచారం. అయితే భట్టి విక్రమార్క కలిసే ప్రయత్నం నిరాకరించినట్లు సమాచారం. ఎందుకంటే 2018 లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణుల ఆశీర్వాదంతో గెలిచిన రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ వారిపై కేసులు బనాయిస్తూ బెదిరింపులకు దిగడంతో మనుషలో పెట్టుకున్న కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కౌంటర్ ఇచ్చే పనిలో పడ్డారు. ఇక రేవంత్ రెడ్డిని అపాయింట్ మెంట్ కోరగా ఆయన కలిసి మాట్లాడదామని చెప్పినట్లుగా తెలుస్తోంది. అలాగే రాములు నాయక్ ను బీజేపీ రాష్ట్ర అధిష్టానం కూడా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది. బీజేపీ టిక్కెట్ ఇస్తామని, ఈనెల 27న అమిత్ షా సమక్షంలో చేరాలని కోరినట్లు సమాచారం. అయితే బీజేపీ అయితే గెలిచే అవకాశం లేదని, ముందుగా కాంగ్రెస్ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేయాలని ఆయన వర్గీయులు చెప్పటనట్లుగా సమాచారం. చూద్దాం రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే రాములు నాయక్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో..?



## ఏన్కూరులో బిఆర్ఎస్ నాయకుల పూజలు

**ఏన్కూరు. ఆగస్టు 22(విజయం న్యూస్)**

వైరా నియోజకవర్గ బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా బానోత్ మదన్ లాల్ ను నియమించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ దిశా కమిటీ సభ్యులు బాధావత్ బాలాజీ, జడ్పిటిసి బాదావత్, బుజ్జి ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థన జరిగాయి. తొలుత మండల పరిధిలోని నాచారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అనంతరం ఏన్కూరు లోని చర్చిలో, మసీదులో ప్రార్థనలు చేశారు. రానున్న ఎన్నికల్లో మదన్ లాల్ అత్యధిక మెజార్టీతో గెలవాలని పూజలు, ప్రార్థనలు చేశారు. ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు 101 కొబ్బరికాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎంద్రాతి మోహన్ రావు, నామా వెంకయ్య, ఇంజం పుల్లయ్య, కొనకంచి వెంకటేశ్వర్లు,వేముల రమేష్ బాబు, పొన్నం హరికృష్ణ, పూర్ణ కంటి నాగరాజు, అశోక్, వీరయ్య, వెంకటేశ్వర్లు, చీటి కోటేశ్వరరావు,నవీన్, జలాల్ ఖాన్,రైలు,శంకర్, నజీర్, ప్రవీణ్,రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు



## రేషన్ షాపులను పరిశీలించిన అదనపు కలెక్టర్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ప్రజా పంపిణీ వ్యవస్థలో చౌక ధర దుకాణాల ద్వారా వినియోగదారులకు సకాలంలో సరుకులు అందించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి సెంటర్, చర్చ్ కాంపౌండ్, ప్రకాష్ నగర్ లలోని చౌక ధరల దుకాణాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాలలో నిర్వహించే స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ తెలిపే బోర్డులు, బయోమెట్రిక్ ఈ-పాస్ యంత్రాలను పరిశీలించారు. సమయ పాలన పాటించాలని, ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఖచ్చితంగా దుకాణాలు తెరిచి వుంచాలని ఆయన తెలిపారు. ప్రతి షాపులో ఆర్డీవో చే జారీచేసిన ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించాలన్నారు. మూసివున్న, ఆథరైజేషన్ సర్టిఫికెట్ ప్రదర్శించని దుకాణాలకు షోకాజ్ నోటీసు జారిచేసినట్లు ఆయన తెలిపారు. ఆకస్మిక తనిఖీలు చేయనున్నట్లు, నిబంధనలు పాటించని దుకాణాలపై చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల డిటి సురేందర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# జలగం దారేటు..?

**మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారా..? బీజేపీ కేంద్ర నాయకత్వం జలగంతో చర్చలు జరుపుతున్నారా..? రాష్ట్ర పార్టీ అధ్యక్షుడితో సహా పలువురు నేతలు జలగంతో టచ్ లోకి వెళ్ళారా..? కొత్తగూడెం టిక్కెట్ ఇస్తామని అఫర్ ఇచ్చారా..? అందుకే కోనేరు చిన్ని పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయారా..? ఆయన బీఆర్ఎస్ గూటిలో చేరుతున్నారా..? కొత్తగూడెంలో ఏం జరుగుతోంది..? రాజకీయం ఎటువైపు టర్న్ తిరుగుతోంది..? కాంగ్రెస్ అశించిందే జరుగుతుందా..? బీజేపీ పాగా వేస్తుందా..? బీఆర్ఎస్ దూకుడు పెంచుతుందా..?**

## బీజేపీ నేతల చూపు.. జలగం వైపు జలగం..?
## టచ్ లోకి వెళ్తున్న కేంద్ర,రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలు
## ఆపర్లను ప్రకటించిన బీజేపీ
## కాంగ్రెస్ కు వెళ్లాలని కార్యకర్తల ఒత్తిడి
## ఆలోచనలో పడిన జలగం వెంకట్రావ్
## రెండు రోజుల్లో కార్యాచరణ

(ఖమ్మంప్రతినిధి–విజయంన్యూస్)

భద్రాద్రికొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారింది.. బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ల లొల్లి పెరుగుతున్న కొద్ది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి.. కొత్తగూడెం టిక్కెట్ వనమా వెంకటేశ్వరరావుకు బీఆర్ఎస్ కేటాయించడంతో అక్కడ రాజకీయం మరింత రంజుకుంది.. మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత జలగం వెంకట్రావ్ చుట్టూ రాజకీయం తిరుగుతోంది.. ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో ఆయన వర్గీయులు అసమ్మత్తిని వ్యక్తం చేశారు. కొత్తగూడెం టిక్కెట్ ను సిట్టింగ్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుకు కేటాయించడంతో జలగం అసంత్రుప్తిని వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ఆయన వర్గీయులు మండిపడుతున్నారు. వయస్సులో సీనియర్ అయి నడవలేని పరిస్థితుల్లో ఉన్న వనమా, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన రాఘవేంద్రలను మరింత దోచుకోమ్మని బీఆర్ఎస్ టిక్కెట్ ఇచ్చినట్లుగా ఉందని మండిపడుతున్నారు. పార్టీ కోసం కష్టపడి గెలిపించి, పార్టీకి అండగా ఉంటూ వస్తున్న జలగం వెంకట్రావ్ కు టిక్కెట్ కేటాయించకపోవడంపై సీఎం కేసీఆర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా వనమాకు సపోర్టు చేసేది లేదని, పార్టీని వీడుతున్నామని ప్రకటించగా, జలగం వెంకట్రావ్ మాత్రం చాలా మౌనంగా ఉన్నారు. ఆయన హైదరాబాద్ లో ఉండగా, ఆయన అనుచరులు మాత్రం తాడోపేడో తెల్చుకుంటామని చెబుతున్నారు.

### జలగం వైపు బీజేపీ చూపు..?

బీజేపీ పార్టీ అకర్ష్ ప్రదర్శిస్తోంది.. టిక్కెట్లు రానీ వారిని, అసంత్రుప్తులను తమ దారికి తెచ్చుకునేందుకు ప్రయత్నాల్లో నిమగ్నమైంది. అందులో భాగంగానే బీఆర్ఎస్ టిక్కెట్ దక్కకపోవడంతో అసంత్రుప్తిగా ఉన్న కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ ను బీజేపీలో చేర్చుకునేందుకు కసరత్తు చేస్తోంది. ఈ మేరకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే జలగం వెంకట్రావ్ కు టచ్ లోకి వచ్చినట్లు తెలుస్తోంది. జాతీయ స్థాయి నాయకులతో పాటు ప్రచార కమిటీ చైర్మన్ గా ఉన్న ఈటెల రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, జాతీయ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి జలగం వెంకట్రావ్‌తో మాట్లాడినట్లు తెలుస్తోంది. రాబోయే ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి బీజేపీ సీటును కేటాయించి, ఉమ్మడి జిల్లా బాధ్యతలను అప్పగిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా ప్రభుత్వం వస్తే కచ్చితంగా మంత్రి పదవి ఇస్తామని చెప్పినట్లుగా తెలుస్తోంది.




అంతే కాకుండా పది నియోజకవర్గాల్లో మరో రెండు స్థానాలను అప్పగిస్తామని, మీకు నచ్చిన వారికి ఇచ్చుకునే అవకాశం ఉంటుందన్నారు. దీంతో జలగం వెంకట్రావ్ మెత్తబడినట్లుగా తెలుస్తోంది. కొత్తగూడెం వచ్చి కార్యకర్తలతో మాట్లాడిన తరువాత నిర్ణయం తీసుకుంటానని హామినిచ్చినట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో హైదరాబాద్ నుంచి కొత్తగూడెం వచ్చి కార్యకర్తలతో మాట్లాడే అవకాశం ఉంది. అయితే కార్యకర్తల నిర్ణయమే పైనల్ అన్నట్లుగా తెలుస్తోంది..

### జలగం వెంకట్రావ్‌ను సంప్రదిస్తున్న కాంగ్రెస్

మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావ్ ను కాంగ్రెస్ పార్టీ సంప్రదిస్తున్నట్లు తెలుస్తోంది. టిక్కెట్ విషయంలో స్పష్టత లేకపోయినప్పటికి పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ద్వారా సంప్రదింపులు జరుగుతున్నట్లు తెలుస్తోంది.. కొత్తగూడెం టిక్కెట్ ఇస్తే పార్టీలోకి వస్తానని చెప్పినట్లుగా విశ్వసనీయ సమాచారం. అయితే కొత్తగూడెం టిక్కెట్ ను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అడుగుతున్న నేపథ్యంలో ఆయనతో పాటు సీఎల్పీ నేత భట్టి విక్రమార్కతో చర్చించిన తరువాత కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అయితే కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జలగం వెంకట్రావ్ ను తీసుకొని కొత్తగూడెంకు జలగం, ఖమ్మంకు పొంగులేటి, పాలేరుకు తుమ్మలను పోటీ చేయిస్తే 10కి పది స్థానాలు గెలవడం ఖాయమని అంటున్నారు. దీంతో జలగం ఆలోచనలో పడ్డారంటా..? ఒక వైపు కార్యకర్తలు, అభిమానులు జలగం ను కాంగ్రెస్ వైపు వెళ్లాలని ఒత్తిడి తీసుకోస్తుండగా, మరో వైపు బీజేపీ అఫర్ల మీద ఆపర్లు ఇస్తుండటంతో జలగం కొంత ఆలోచనలో పడ్డారు. రెండు రోజుల్లో ఆయన తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.. ఇదిలా ఉంటే జలగంకు టిక్కెట్ కన్ఫామ్ అయ్యిందని సోషల్ మీడియాలో ఓ ప్రచారం చెక్కర్లు కొట్టడంతో తొందరపడిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు చిన్ని ఆ పార్టీకి రాజీనామా చేశాడు. అంతేకాదు బీజేపీ పార్టీ కూడా కొనేరు చిన్నిని పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. దీంతో కొత్తగూడెం జిల్లాలో రాజకీయం రసవత్తరంగా మారింది..

# ఖమ్మాన్ని హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తా

## ఖమ్మంను సుందరంగా చూడటమే లక్ష్యం
## మురుగునీటి గోళ్లపాడును సుందరంగా తీర్చిదిద్దా
## ప్రతి వీధి అద్భుతంగా ఉంది
## సీఎం కేసీఆర్ దయతోనే అభివద్ధి సాధ్యమైంది

**ఖమ్మం ప్రతినిధి, ఆగష్టు, 22(విజయం న్యూస్)**

ఖమ్మం నగరాన్ని అన్ని రంగాలలో హైద్రాబాదు నగరానికి ధీటుగా అభివృద్ధి పర్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలో పలు డివిజన్ లలో రూ. 2. 10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. 18వ డివిజన్ శ్రీరాం నగర్ రోడ్ నెం. 5 లో రూ.కోటి తో నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు, 31వ డివిజన్ గ్రెన్ మార్కెట్ ఎదురుగా రూ. 70 లక్షలతో నిర్మించనున్న సీసీ సైడ్ డ్రైన్ నిర్మాణ పనులకు, 33వ డివిజన్ గాంధీ నగర్ లో రూ. 40 లక్షలతో నిర్మించనున్న సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. గతంలో ఎన్నడూ లేనివిధంగా నిధులను మంజూరు చేయించి నగరాన్ని అభివృద్ధి పర్చడం జరిగిందని ఖమ్మం నగరం అభివృద్ధిలో రాష్ట్రంలో ముందంజలో



ఉందని, ఇంకా చేపట్టాల్సిన అనేక పనులు ఉన్నాయని, నగర అబివృద్ధికి నిధులు సమకూర్చి ఆవిష్కరణలు, కొత్త పనులు చేపట్టాల్సి ఉందని మంత్రి తెలిపారు. ఇప్పటికే నగర స్వరూపాన్ని మర్చేశామని ఇంకా మిగిలి ఉన్నది కూడా పూర్తి చేస్తే తన బాధ్యత నెరవేరుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమానంగా తీసుకెల్లామని మంత్రి అన్నారు. కేవలం గోళ్లపాడు మురుకి కాల్వ అభివృద్ధి కోసమే రూ. 100 కోట్లతో అభివృద్ధి చేశామని అన్నారు. మున్నేరుపై ఎప్పుడో బ్రిటిష్ వారు నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని, ముఖ్యమంత్రి కేసీఅర్ గారి చొరవతో అక్కడ రూ. 180 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తున్నామని ఇది ఎవరైనా ఊహించారా అని ప్రశ్నించారు. ఇంటింటికీ కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్ చెక్కులు ఇచ్చామని, ఇంటింటికీ నల్లాల ద్వారా శుద్ధమైన త్రాగునీరు అందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఈ ఈ పబ్లిక్ హెల్త్ రంజిత్, స్థానిక కార్పొరేటర్ లు, స్థాని ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# హరి ప్రియకే టికెట్..!

- పెదవి విరుస్తున్న అసంతృప్తి వాదులు
- ఇప్పటికే సమావేశమైన నేతలు
- రెండు వర్గాలుగా విడిపోయిన బి ఆర్ ఎస్ టీం
- ఓ పక్క సంబరాలు జరుపుకుంటున్న హరిప్రియ వర్గం
- మరోపక్క ఓటమి లక్ష్యంగా ఎదురు చూస్తున్న కీలక నాయకులు
- త్రిసభ్య కమిటీ ఏం చేస్తుందో ఆలోచిస్తున్న విశ్లేషకులు





(ఇల్లందు -విజయం న్యూస్)

అనుకున్నదొక్కటి .అయ్యిందొకటి ,బి ఆర్ ఎస్ వ్యతిరేక వర్గం బోల్తా పడింది . ప్రస్తుత ఎమ్మెల్యేకు టికెట్ ఇస్తే పని చేయమని ఇదివరకే ప్రకటించారు. ఐదు మండలాల చెందిన కీలక నాయకులు రెండు రోజుల క్రితం సమావేశమయ్యారు. హరి ప్రియ టికెట్ ఇస్తే సహకరించబోమని సు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సీఎం కేసీఆర్ సిట్టింగ్ ఎమ్మెల్యేకి కేటాయించడం పట్ల ప్రముఖ వ్యతిరేక వర్గం ప్రజాప్రతినిధులు అంతా పెదవి విరుస్తున్నారు. గెలుపు ఓటముల్లో వ్యతిరేక నాయకుల పాత్ర కీలకం కానుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు .మరోపక్క సీఎం ట్విస్ట్ ఇస్తూ త్రిసభ్య కమిటీతో ఒకవేళ అభ్యర్థులు మార్చవలసి వస్తే ఆలోచిస్తామని చెప్పకనే చెప్పారు. ఈ నేపథ్యంపై విజయం ప్రత్యేక కథనం.

ఇల్లందుకు అరుదైన చరిత్ర. ఒకప్పుడు బొగ్గుటకు ముద్ర పడింది. బొగ్గు గనులకు పుట్టినిల్లు. ఇప్పుడు బొగ్గుట్ట గురించి చర్చించుకోవాల్సి వస్తుంది. రాజకీయ నేపథ్యం పరిశీలిస్తే కమ్యూనిస్టు, విప్లవ పార్టీలది ఆదిపత్యం. ట్రెండు మారింది. ఊహించని విధంగా ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం విజయం సాధించింది ఆ తర్వాత తెలంగాణ ఏర్పడిన తర్వాత వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ విజయం సాధించింది . 2014లో కోరం కనకయ్య కాంగ్రెస్ నుంచి గెలిచి టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు .ఆ తర్వాత స్వల్ప తేడాతో కోరంపై201 కాంగ్రెస్ నుంచి బరిలో నిలిచిన హరిప్రియ విజయం సాధించింది . ఆ తరువాత టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 2018 లో కోరం పై హరిప్రియ స్వల్ప తేడాతో విజయం సాధించింది అనంతరం నియోజవర్గంలో రెండు వ్యతిరేక కార్యకలాపం నిర్వహిస్తున్నారు గ్రూపులు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో హరిప్రియ వర్గంలోనే కొంతమంది కీలక నాయకులు హరిప్రియకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా బహిరంగంగా ఓడిస్తామని, టికెట్ ఇవ్వొద్దంటూ అధిష్టాన్నికి ఫిర్యాదు చేశారు. అధిష్టానం అన్ని విధాలుగా ఆలోచిస్తుందని హరిప్రియ వ్యతిరేక వర్గీయులు భావించారు. ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు నీ కలిసి టిక్కెట్ ఇవ్వొద్దని చెప్పిన దాఖలాలు ఉన్నాయి .టికెట్ ఇస్తే సహకరించమని చెప్పగానే చెప్పారు .అయితే అధిష్టానం హరిప్రియ కి మొగ్గు చూపింది. లాజిక్ ఏంటంటే ప్రతి నియోజకవర్గానికి త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తాం అభ్యర్థులను వ్యతిరేకతుంటే పరిశీలిస్తామని కెసిఆర్ ప్రకటించారు. అభ్యర్థులపై వ్యతిరేకత అభ్యర్థులపై వ్యతిరేకత ఉంటే త్రిష కమిటీ చూసుకుంటుందని ఆపై అభ్యర్థుల మార్పు చూసుకుంటామన్నారు .అదును కోసం వ్యతిరేకులు ఎదురు చూస్తున్నట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఇల్లందు పట్టణంలోని కీలకమైన నేతలు వ్యతిరేకంగా ఉన్నారు. అదేవిధంగా ఐదు మండలాలకు సంబంధించిన కొందరు ప్రజాప్రతినిధులు, కీలక నాయకులు వ్యతిరేకతగా ఉన్నారు. రాబోయే రోజుల్లో ఓటమిక .లేదా గెలుపు కోసం. కృషి చేస్తారో లేదో అనేది వేచి చూడాలి .రాజకీయ విశ్లేషకులు మాత్రం ప్రత్యర్థికే సహకరిస్తారని మెజార్టీగా అభిప్రాయపడుతున్నారు. ఏం జరుగుతుందనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే.



## బాధితునికి ఎల్వోసీ చెక్కును అందజేసిన నామ

**అడిగిన ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం**

**రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు అండగా ఉండాలి**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఖమ్మం, ఆగస్ట్ 22(విజయంన్యూస్):**

సీఎం ఆర్ఎఫ్ ద్వారా ఎన్నో పేద కుటుంబాలు ఆపదలో లబ్ది పొందుతున్నాయని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు అన్నారు.ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన కె. ఆనందం అనే వ్యక్తి అనారోగ్యంతో అవస్థపడుతున్నారు. మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ఎంపీ నామ ను ఆశ్రయించగా నామ వెంటనే స్పందించి, రూ.2.50 లక్షల విలువైన ఎల్ ఓసీ చెక్కును మంజూరు చేయించారు. మంగళవారం హైదరాబాద్ లోని స్వగృహంలో ఎంపీ నామ ఎల్వోసీ చెక్కును బాధితునికి అందజేసి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ గతానికి భిన్నంగా నేడు సీఎం కేసీఆర్ అడిగిన వారందరికీ సీఎంఆర్ ఎఫ్ పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తూ, పార్టీలకతీతంగా ఆదుకుంటున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదని అన్నారు. గతంలో చెప్పులు తిరిగేలా తిప్పించుకుని, ఒకరిద్దరికీ అదీ రికమండేషన్ ఉన్న వారికి మంజూరు చేసేవారని చెప్పారు. కానీ నేడు సీఎం కేసీఆర్ ఆదేశాలతో ప్రతి ఒక్కరికి సాయం అందుతుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు మరింత అండగా ఉండి మూడోసారి సీఎంగా గెలిపించుకోవాలని నామ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా మండల అధ్యక్షులు బాణాలు వెంకటేశ్వరరావు, వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ బీడీకే రత్నం, జెట్ప్ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మహమ్మద్, మచ్చా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఎస్ఐ మనీషాకు పొంగులేటి అభినందన

**- పలువుర్ని పరామర్శించి అర్థిక చేయూతనందించిన పొంగులేటి**

(ఖమ్మం-విజయంన్యూస్):

ఖమ్మం నగరం 46వ డివిజన్ జూబ్లీపురకు చెందిన పేదింటి కుసుమం మిడిదొడ్డి మనీషా ఓపెన్ కేటగిరిలో ఎస్ఐ పోస్టుకు అర్హత సాధించడం పట్ల తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో ఆ యువతిని అభినందించారు. హమాలీ బిడ్డ ఎస్ఐ పోస్టుకు ఎంపికవ్వడం గర్వకారణమని పేర్కొన్నారు. ఇంకా ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు.



### హమాలీ కుటుంబానికి ఆర్థికసాయం

అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఊటుకూరి రామనర్సయ్య కుటుంబానికి పొంగులేటి ఆర్థికసాయం అందజేశారు. రూ. 20వేలను ఆసుప్రతి ఖర్చుల నిమిత్తం స్థానిక నాయకులు బాణాల లక్ష్మణ్ చేతుల మీదుగా ఈ మొత్తాన్ని అందించారు. భవిష్యత్తులోనూ వారి కుటుంబానికి తనవంతు సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్డా నగేష్, షేక్ ఇమామ్, మరాటి బీరేష్, ఎమ్మె రామకృష్ణ, హమాలీ సంఘం నాయకులు జెట్ట కృష్ణయ్య, దొడికె కృష్ణ, బుగ్గ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

### కొణిజర్ల మండలంలో పర్యటించిన పొంగులేటి

కొణిజర్ల : మండలంలోని సిద్దిక్ నగర్ గ్రామంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మంగళవారం పర్యటించారు. శీనన్నకు కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున మోటర్ సైకిల్ ర్యాలీతో, డప్పు వాయిద్యాలు, కోలాట బృందంతో ఘన స్వాగతం పలికారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, మాజీ సర్పంచ్ భాగం రఘునాథరావు విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అలాగే వృద్ధులకు 4 వేల రూపాలయల ఫించన్, నిరుద్యోగ యువకులకు 2 లక్షల ఉద్యోగాలను మొదటి సంవత్సరంలోనే భర్తి చేస్తామని, గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే అందజేస్తామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వెంట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయబాయి, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, ఎల్.ఎం.డీ కన్వీనర్ సూరంపల్లి రామారావు, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఆత్మకమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఎంపీపీ గోసు మధు, గ్రామ



సర్పంచ్ జ్యోతి, ఉప సర్పంచ్ పాపగంటి సువార్త, మాజీ ఎంపీటీసీ ఎదునూరి శ్రీను, నాయకుడు కృష్ణారావు, రాయల పుల్లయ్య, ఎంపీటీసీ గుండ్ల కోటి, మదన్ , చల్లగొండ్ల సురేష్, రాంపూడి రోషయ్య, కొనకంచి మోషే, సురభి వెంకటప్పయ్య, తుళ్లూరి నవీన్, కావూరి శ్రీను, గడల నరేందర్ నాయుడు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కటుకూరి నర్సింహారావు, ఊటుకూరి రంజిత్, పూనాటి బాబు, దొడ్డా బాబు, పాపకంటి చిన్నబాబు, కన్నెగంటి రావు, బండారు శ్రీను, షేక్ జాన్ పాషా (గన్ను), మురళి, మచ్చా రామారావు, షేక్ రహీం, కొల్లి రమేష్, గొల్లమందన చిన్న వెంకటేశ్వర్లు, నగేష్, భాగం కిరణ్, నాగిరెడ్డి, ప్రేమ్ చంద్, శ్రీను, బండి వెంకటరమణ, జీవన్, అన్సర్, కన్నెగంటి హుస్సేన్, షేక్ బుడాన్ సాహెబ్, జాలాది భద్రయ్య తదితరులున్నారు.

### పలువురికి పరామర్శ

అనంతరం పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీను తల్లి ఇటీవల మరణించినందున వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అదేవిధంగా పల్లిపాడులో ఇటీవల మరణించిన మాచర్ల మల్లికార్జున్ కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇమ్మడి హరీష్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# మట్టాదయానంద్‌కు బిగ్ షాక్

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌కు మరో షాక్ తగిలింది.. సత్తుపల్లి నియోజకవర్గ టిక్కెట్ ను ఆశీస్తున్న మట్టా దయానంద్‌కు జిల్లా కలెక్టర్ షాక్ ఇచ్చారు. ఆయనే దళితుడు కాదంటూ జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ప్రకటించారు.. ఒక వైపు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీకి నాయకులు వలస వెళ్తుండగా, మరో వైపు కాంగ్రెస్ నేతలకు పోటీ చేసే అవకాశం కోల్పోతున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, దయానంద్ వర్గీయులు, అనుచరులు ఆయోమయంలో పడిపోయారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గానికి చెందిన మట్టా దయానంద్ విజయ్ కుమార్ తండ్రి కులాంతర వివాహం చేసుకున్నారు. తండ్రి బీసీ గౌడ కులానికి చెందిన వ్యక్తి కాగా, తల్లి దళిత కులానికి చెందిన మహిళ కావడంతో ఆనాడు చట్టం చెప్పిన ప్రకారం మట్టాదయానంద్ తల్లి వారసత్వంగా ఎస్సీ ధృవీకరణ పత్రాన్నిపొందారు. ఆయన చదువులతో పాటు రాజకీయ పదవులను కూడా పొందారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. కాగా అతి కొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో పోటీ చేసేందుకు సిద్దమైన దయానంద్, కాంగ్రెస్ నుంచి పోటీ చేసేందుకు కావాల్సిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు భారీగా ప్రచారం ప్రారంభించారు. ఎవరు ఊహించని విధంగా కార్యక్రమాలు చేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీపై మట్టా దయానంద్ గెలుపు అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరిగింది. రెండు రోజుల క్రితం ఆయన కాంగ్రెస్ టిక్కెట్ కోసం గాంధీభవన్ లో దరఖాస్తు చేసుకోవాలని నిర్ణయించారు.



## అర్హుడు కాదని నిర్ణయించిన కలెక్టర్

మట్టా దయానంద్ ఎస్సీ కుల ధృవీకరణ పత్రం పొందటాన్ని సవాల్ చేస్తూ ములుగు జిల్లా (ఉమ్మడి ఖమ్మం) వెంకటాపురం గ్రామానికి చెందిన కొడారి వినాయక రావు అధికారులకు ఫిర్యాదు చేశారు. తప్పుడు మార్గంలో మట్టాదయానంద్ ఎస్సీ కుల ధృవీకరణపత్రం పొంది, రాజ్యాంగ పదవుల కోసం పోటీపడ్డారని, ఎస్సీలకు దక్కాల్సిన రాజ్యాంగ హక్కును దయానంద్ పొందారని వినాయక రావు ఫిర్యాదు చేశారు. వినాయకరావు ఫిర్యాదుపై స్పందించిన అధికారులు ఈ మేరకు ఏప్రిల్ 9, 2021న విచారణ చేపట్టారు. అనంతరం పూర్తి స్థాయిలో దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా వివిధ దశలలో అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్లార్ స్థాయి అధికారులతో సమగ్ర విచారణ జరిపించి నివేదికల సమర్పించారు. వినాయకరావు ఫిర్యాదుపై మట్టా దయానంద్ ను విచారణకు పిలిచి జిల్లా స్థాయి స్క్రుటినీ కమిటీ ఆదారాలు సమర్పించాలని ఆదేశించింది. కాగా మట్టా దయానంద్ ఎస్సీ(మాల) కమ్యూనిటీ కులానికి చెందిన వ్యక్తిగా నిరూపించుకోవడంలో విఫలమయ్యారని సత్తుపల్లి తహసీల్దార్ నివేదిక సమర్పించారు. కులాంత వివాహాలలో పిల్లలు ఏ కులాన్ని పొందుతారనే అంశంలో గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులకు లోబడి మట్టా దయానంద్ ఎస్సీ కుల ధృవీకరణ పొందుటకు, రిజర్వేషన్ హక్కు దక్కించుకొనుటకు అర్హుడుకాదని నిర్ణయించిన ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఖమ్మం జిల్లా సత్తుపల్లి కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ కు ఎస్సీ కుల ధృవీకరణ పత్రం రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. కుల ధృవీకరణ పత్రాల వివాదంలో గతంలో ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పులను తమ ఆదేశాల్లో ఉటంకించిన జిల్లా కలెక్టర్.. మాట్టాదయానంద్ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాన్ని రద్దు చేస్తున్నట్టూ, ఆయా జిల్లా శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ సమాచారం పంపించారు. దీంతో ఖమ్మం జిల్లాలో హాట్ టాఫిక్ గా మారింది. మరికొద్ది రోజుల్లోనే ఎన్నికలు ఉన్న నేపథ్యంలో మట్టా దయానంద్ పోటీ చేసేందుకు సర్వం సిద్ధమవుతుండగా ఇంతలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దు చేయడం పట్ల మట్టా దయానంద్, ఆయన అనుచరులు ఒక్కసారిగా అవాక్కైయ్యారు. అయోమయంలో పడిపోయారు. కలెక్టర్ నిర్ణయంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఆయన హైకోర్టు కు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది..

**ఎస్సీ కుల ధృవీకరణ పత్రం రద్దు**
**ఉత్తర్వులను జారీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పీ గౌతమ్**
**సత్తుపల్లిలో పోటీ పై నీలినీడలు**
**ఆయోమయంలో మట్టా వర్గియులు, అనుచరులు**
**ధృవీకరణ పత్రం రద్దుపై హైకోర్టును ఆశ్రయించే అవకాశం**
**ప్రభుత్వ కుట్రలో భాగమేనంటున్న మట్టా అనుచరులు**



## పోటీపై నీలినీడలే..?

కాంగ్రెస్ పార్టీ నుంచి సత్తుపల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావించిన మట్టా దయానంద్ కు జిల్లా కలెక్టర్ ఊహించని షాక్ నిచ్చారు. కుల ధ్రువీకరణ పత్రం రద్దు చేస్తూ నిర్ణయం తీసుకోవడంతో మట్టా దయానంద్ సత్తుపల్లిలో పోటీ చేసే అవకాశం లేదు. జనరల్ స్థానంలో పోటీ చేసే అవకాశం ఉందే తప్ప సత్తుపల్లిలో పోటీ చేసే అవకాశం లేదని విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో ఆయన హైకోర్టు కు వెళ్దామని చెబుతున్నప్పటికి పోటీ చేసే విషయంపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే ఆయన భార్య రాఘమయి దళితబిడ్డ కావడంతో ఆమెను బరిలో నిలిపే అవకాశాలున్నాయి. ఈ పరిస్థితి వచ్చే అవకాశం ఉంటుందని భావించిన మట్టా దయానంద్ ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యాక్రమంలో ఆయన భార్యను తీసుకోస్తూ ప్రజలకు పరిచయం చేస్తూ ముందుకు వెళ్లారు. దీంతో మట్టా దయానంద్ భార్య రాఘమయి కూడా సత్తుపల్లి ప్రజలకు తెలిసినాయకురాలే కావడంతో మట్టా దయానంద్ తన భార్యకు టిక్కెట్ ఇవ్వాలని కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి మట్టా దయానంద్ కులధ్రువీకరణ పత్రంను రద్దు చేయడంతో ఖమ్మం జిల్లాలో రాజకీయం మరింతగా హీటెక్కిందనే చెప్పాలి.

---

# ఎన్నికలొస్తున్నాయ్..! టూరిస్ట్ లొస్తారు జాగ్రత్త..!!

**- రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారం**
**- ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తాం**
**- తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**- జూలురుపాడులో కాంగ్రెస్ ముఖ్యకార్యకర్తల సమావేశం**

(జూలురుపాడు-విజయంన్యూస్):

ఎన్నికలొస్తున్నాయ్... టూరిస్ట్ లొస్తారు జాగ్రత్త అని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజలకు సూచించారు. జూలురుపాడులో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా నిత్యం ప్రజలతోనే తాను మమేకమై ఉన్నానని....వారి కష్టసుఖాల్లో పాలుపంచుకున్నానని తెలిపారు. కానీ అధికారం ఉన్న నాయకులెవ్వరూ ఇంతవరకు ప్రజలు ఎలా ఉన్నారు... వారి సార్థక బాధలు ఎంటి అని తెలుసుకునే కనీస ప్రయత్నం చేయలేదని దుయ్యబట్టారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ ప్రజలను ప్రసన్నం చేసుకోవడానికి వస్తారని... ఎవరు మనవాళ్లో... ఎవరు పరాయి వాళ్లో ప్రజలు గుర్తించాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ అధికారంలోకి వచ్చాక



ఇందిరమ్మ ఇళ్ళు.... రూ.500కే వంటగ్యాస్... ఏడాదిలోనే రెండు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం.... గిరిజనులకు పోడు పట్టాలు... రైతు సోదరులకు రూ. రెండు లక్షల రుణమాఫీ.... రూ. 4వేల పెన్షన్ సౌకర్యం తదితర హామీలన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ జిమ్మిక్కులు ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కు పోయే కాలం... కాంగ్రెస్ కు మంచి కాలం రావడానికి కేవలం మూడు నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకురాలు బాణోత్ విజయబాయి, సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్, పాలెపు భద్రయ్య, భ్యూ అమ్మ, మద్దిశెట్టి వంశీ, బొడ్డు కృష్ణయ్య, పోతురాజు నాగరాజు, ముత్తినేని రామయ్య, లేళ్ల గోపాల రెడ్డి, పప్పులు నరసింహారావు, బాణోత్ హరి, బాణోత్ ప్రసాద్, స్వర్ణ శేషయ్య, నర్వనేని పుల్లారావు, మర్రి నరసింహారావు, శీలం శెట్టి భూపతిరావు, కళ్యాణపు నరేష్, దుద్దుకూరి సుమంత్, ఉన్డెల వెంకటశ్వర్లు, వందనం సత్యనారాయణరావు, అల్లాడి లింగారావు, భూక్య అనిల్, ఆంగోత్రి శ్రీనివాసరావు, భ్యూ దీక్ష, రావూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.


**రఘునాథపాలెంలో పొంగులేటి పర్యటన**

రఘునాథపాలెం : తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి రఘునాథపాలెం మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా రాంక్యా తండా, మంగ్యా తండా, సూర్యతండా గ్రామాలను సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థికసాయం కూడా అందజేశారు. ఆపదలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ మలీదు జగన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్మూర్తి, ఆరీఫ్, దేవ్ సింగ్, శంకర్ తదితరులు ఉన్నారు.



# బౌద్ధస్తూపాన్ని సందర్శించిన బీజేపీ ఎమ్మెల్యే మహాపాత్రో

## చారిత్రిక ఆధ్యాత్మిక స్థలం నేలకొండపల్లి మండలమన్న బీజేపీ నేత



**(నేలకొండపల్లి-విజయంన్యూస్)**

నేలకొండపల్లి అత్యంత చారిత్రిక ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన కేంద్రమని ఒడిస్సా రాష్ట్రానికి చెందిన బ్రహ్మగిరి శాసనసభ్యులు ఎల్ బి మహాపాత్రో అన్నారు. బిజెపి ఎమ్మెల్యే ప్రవాస్ కార్యక్రమంలో భాగంగా పాలేరు అసెంబ్లీలో పర్యటిస్తున్న మహాపాత్రో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తో కలిసి నేలకొండపల్లి మండల కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా మండల పార్టీ ఘన స్వాగతం పలికారు. తొలుత నేలకొండపల్లిలోని బౌద్ధారామాన్ని సందర్శించిన మహాపాత్ర తదుపరి నేలకొండపల్లిలోని ప్రాచీన వెంకటేశ్వరని ఆలయాన్ని సందర్శించి పూజలు జరిపి, భక్త రామదాసు మందిరాన్ని సందర్శించిన మహా పాత్ర మీడియాతో మాట్లాడుతూ ఇంత చారిత్రక ప్రాధాన్యం ఉన్న ప్రాంతాన్ని గత పాలకులు అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడం శోచనీయం అన్నారు. తాను కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖామాత్యులు కిషన్ రెడ్డి గారితో మాట్లాడి ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు కేటాయించే ప్రయత్నం చేస్తానని అన్నారు. అనంతరం బిజెపి మండల సమావేశంలో పాల్గొన్న ఆయన తెలంగాణలో కేసీఆర్ కుటుంబ అవినీతి నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని భారతీయ జనతా పార్టీ సరైన ప్రత్యామ్నాయమని ప్రజలు భావిస్తున్నారని ఈ నేపథ్యంలో పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలని మహాపాత్ర అన్నారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారంతా మరలా టిఆర్ఎస్ పార్టీలోనే చేరతారని భావనలో ప్రజలు ఉన్నారని కాంగ్రెస్ తెలంగాణ ప్రజల విశ్వాసం కోల్పోయిందని మహాపాత్ర అన్నారు బిజెపి బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని అన్ని పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేసుకోవాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. 27వ తేదీన ఖమ్మం నగరానికి రానున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా గారు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయడానికి పెద్ద ఎత్తున నేలకొండపల్లి నుండి బిజెపి కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనంతరం బోధలబండ గ్రామంలో మిలిటరీలో పనిచేస్తున్న జవాన్ల కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి అభినందించారు గ్రామంలో వైద్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు సన్మానం చేశారు పైనంపల్లి గ్రామంలో ఎస్సీ మోర్చా నాయకుడు సూర్య పల్లి జ్ఞాన రత్నం ఇంట్లో కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు కేంద్రం నిధులతో నిర్మిస్తున్న కోదాడ రహదారి నిర్మాణ పనులను బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు ఇటీవల పార్టీలో చేరిన కొత్తూరు వార్డు సభ్యుడు పాగతి సుధాకర్ కుటుంబ సభ్యుల్ని అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షుడు మన్నే కృష్ణారావు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి విజయ రెడ్డి, సీనియర్ నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, షరీఫ్ ఉద్దీన్, మోయిన్, వీరెల్లి లక్ష్మయ్య, పాగర్తి సుధాకర్, నాగాచారి, మన్నే రాధాకృష్ణ, కాలింగ్ వెంకటేశ్వర్లు, చల్ల మల్లేష్, కాసాని ఉదయ్, పాలకుర్తి ధను మూర్తి, శ్రీకాంత్, గోపి, బ్రహ్మం, ఉదయ్, వీరబాబు, నాగేశ్వరరావు, రాము, రాజు, బ్రహ్మం, శ్రీనివాస చారి తదితరులు హాజరైయ్యారు.

# ముదిరాజ్‌లపై రాజకీయ కక్ష తగదు

### - రాజకీయ అవకాశం ఇచ్చిన పార్టీలకే మా ప్రాధాన్యత

### -విలేకరుల సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు

**ఖమ్మం, ఆగస్టు 22(విజయంన్యూస్):**

పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లపై రాజకీయ కక్ష తగదని, ఏ రాజకీయ పార్టీ అయితే ముదిరాజ్ లకు రాజకీయ అవకాశాలు ఇస్తుందో ఆ పార్టీకి ప్రాధాన్యత కల్పించి గెలిపించుకుంటామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ అన్నారు. మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రావుల హనుమంతరావు ముదిరాజ్ మాట్లాడుతూ... పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, అగ్రకులాల వారికి 50% కంటే ఎక్కువ సీట్లు కేటాయించి, 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీలను తక్కువ సీట్లు కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఓట్లు వేయడానికి కానీ సీట్లు ఇవ్వడానికి పనికిరామా అని విమర్శించారు. అడుక్కునే స్థాయిలో ఉన్నంతకాలం అట్టడుగు స్థాయిలోనే ఉంచుతారన్నారు. తెలంగాణ సాధనలో 13 మంది ముదిరాజు బిడ్డలు




అమరులయ్యారని, పోలీస్ కృష్ణ అన్నను ఏమాత్రం గుర్తించడం లేదన్నారు. కెసిఆర్ ప్రకటనలో ఒక్క ముదిరాజ్ కూడా లేకపోవడం దారుణమన్నారు. బీసీలలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ లను విస్మరిస్తే తగిన గుణపాఠం తప్పదు అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయితే ముదిరాజ్ లకు సీట్లు కేటాయిస్తుందో ఆ పార్టీలను ఆదరించి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ముదిరాజ్ లు ఐక్యంగా ఉండి సమస్యల సాధనకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ నాయకులు కొప్పెర జానకిరాములు, పగడాల అనంతరాములు, బొమ్మకంటి సైదులు, దంతాల కేశవరావు, పడిశనబోయిన రమేష్, చింతల వెంకన్న, వెంగంపల్లి సురేష్, పొన్నెబోయిన సాయి, కుడితి సురేష్, దంతాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# కూలీల సమస్యలను తెలుసుకున్న రాయల

**కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలన్ని పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ నేత**

**(తిరుమలాయపాలెం-విజయంన్యూస్)**

పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం అజ్మీరా తండా గ్రామంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు మంగళవారం పర్యటించారు. వరి నాటు కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలను రాయల నాగేశ్వరరావు అడిగి తెలుసుకున్నారు. కూలీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు ఆయన దృష్టి కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని నాగేశ్వరరావు విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరి సమస్యలు పరిష్కారమవుతాయని ఆయన తెలిపారు... అనంతరం తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం గ్రామంలో గుండె పోటుతో మరణించిన చవాన్ రామచంద్రు చిత్ర పటానికి టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పూల మాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, వారి కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు.. అలాగే తిరుమలాయపాలెం మండలం అజ్మీరాతండా గ్రామ పంచాయతీ రాకాసి తండా గ్రామం లో జర్పుల వీరన్న నాయక్-పార్వతి గార్ల కుమారుని వివాహానికి టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులు మహేష్-అఖిల లను ఆశీర్వదించి వారికి నూతన వస్త్రాలు బహూకరించారు.

## స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

**విలేకర్ల సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు మురళి**

**ఖమ్మం, ఆగస్టు 22(విజయం న్యూస్):**




తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10సంవత్సరాల కాలంలో మొట్ట మొదటిసారిగా ఎక్కువ మొత్తంలో 5204 స్టాఫ్ నర్స్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చి ఆగస్టు 2న పరీక్ష నిర్వహించారని, ఆ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని స్టాఫ్ నర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మురళి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం స్టాఫ్ నర్సుల నియామకం కొరకు నిర్వహించిన పరీక్షా ఫలితాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 1827 స్టాఫ్ నర్సుల నియామకం కొరకు మరొక నోటిఫికేషన్ ఇచ్చారని దానికి మరో పరీక్ష నిర్వహించకుండా ఆగస్టు 2న పరీక్ష రాసిన వారిలోనే ఈ పోస్టులను కూడా కలపాలని ప్రభుత్వాన్ని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్టాఫ్ నర్స్ లకు 20 మార్కులు కలపటం సమంజసం కాదని, సీనియారిటీ, వ్రాత పరీక్షలో మార్కుల ఆధారంగానే పోస్టులను నింపాలని డిమాండ్ చేశారు. కరోనా టైంలో ప్రభుత్వం అవకాశం కోసం స్టాఫ్ నర్స్ లను నియమించుకొని తర్వాత తొలగించటం దుర్మార్గమన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో అనేక సంవత్సరాలుగా తక్కువ వేతనానికే పనిచేస్తున్నామని, తమకు కుటుంబం, పిల్లలు ఉన్నారని ప్రభుత్వం మా సమస్యను అర్థం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బి. కళ్యాణి, జి. వీరకుమారి, బి. మణి తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌కు తుమ్మల గుడ్ బై..?

**త్వరలో ఖమ్మం జిల్లాకు తుమ్మల**
**నాయకన్ గూడెం నుంచి భారీ ర్యాలీ, రోడ్ షో.. కూసుమంచిలో సభ**
**తాడోపేడో తెల్చనున్న మాజీ మంత్రి**
**పాలేరులో తుమ్మల అనుచరుల తిరుగుబావుట**
**ఖమ్మం రూరల్ మండలంలో ఓ పంక్షన్ హాల్ లో సమావేశం**
**కాంగ్రెస్ కు వెళ్లాల్సిందేనని తీర్మాణం చేసిన అనుచరులు**
**తుమ్మల ఏ నిర్ణయం తీసుకున్న ఆయన వెంటేనన్న వర్గీయులు**

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారా..? టిక్కెట్ రాని పక్షంలో ఆయన జాతీయ పార్టీలోకి వెళ్లేందుకు మార్గం సులువు చేసుకుంటున్నారా..? అనుచరులతో మాట్లాడేందుకు ప్రయత్నం చేస్తున్నారా..? పాలేరు నియోజకవర్గం నుంచి బరిలో నిలిచేందుకు సర్వం సిద్ధమవుతున్నారా..? నమ్మిన నాయకుడు మోసం చేయడంతో తాడోపేడో తేల్చేందుకు సిద్దమైయ్యారా..? అనుచరులకు మాజీ మంత్రి ఏం చెబుతున్నారు..? ప్రజలకు ఏం చెప్పబోతున్నారు..? ఎప్పుడు ఖమ్మం జిల్లాకు రాబోతున్నారు..? వచ్చిన తరువాత ఏం ప్రకటన చేయబోతున్నారు..? ఇదే టెన్షన్.. ఇదే సర్వత్ర చర్చ.. ఎక్కడ చూసిన ఇదే మాట.. తుమ్మల ఏం చేయబోతున్నారనే విషయంపై సర్వత్ర చర్చ జరుగుతోంది.. రెండు రోజుల్లో ఖమ్మం రాబోతున్న మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే విషయంపై ఉత్కంఠ నెలకొంది.. అయితే ఇంతలోనే ఆయన అనుచరులు, అభిమానులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి రాజీనామా చేయాల్సిందేనని పట్టుబడుతుండటం గమనర్హం. పాలేరు నియోజకవర్గంలో ఏం జరుగుతోంది..?

(కూసుమంచి-విజయంన్యూస్)

ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ల లోల్లి గల్లికి పాకింది..టిక్కెట్ దక్కని నేతలు పార్టీని వీడేందుకు సిద్దమైయ్యారు. తాడో పేడో తెల్చుకునే పనిలో పడ్డారు.. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గానికి టిక్కెట్ అశించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సీఎం కేసీఆర్ టిక్కెట్ నిరాకరించడంతో ఆయన రగలిపోతున్నట్లుగా తెలుస్తోంది. నమ్మిన నాయకుడు వెన్నుపోటు పొడిచారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన్నే నమ్ముకుని నియోజకవర్గంలో ఎన్నో అవమానాలు ఎదురైన, ఆయన అనుచరులకు టిక్కెట్ ఇవ్వకపోయిన భరించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇప్పుడు అసలకే ఎసరు రావడంతో తాడోపేడే తెల్చుకునే పనిలో పడ్డారు. టిక్కెట్ కోసం కాకుండా పాలేరు లో ఎలా గెలవాలనే విషయంపై ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.. టిక్కెట్ ఇవ్వని స్నేహితుడికి ఎలాంటి రిటన్ గిఫ్ట్ ఇవ్వాలనే విషయంపై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆయన కొంత మంది సీనియర్ నాయకులను, ఆయనతో కలిసి పనిచేసిన సీనియర్ నాయకులతో చర్చిస్తున్నట్లు సమాచారం. కాగా స్నేహితులు సలహా మేరకు బీఆర్ఎస్ పార్టీ వీడేందుకు నిర్ణయించుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఆయన అతి కొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ కు అల్టిమేటం జారీ చేసే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

## కాంగ్రెస్ గూటికి తుమ్మల..?

తుమ్మల నాగేశ్వరరావు కు బీఆర్ యస్ అధినేత సీఎం కేసీఆర్ పాలేరు టికెట్ నిరాకరించడంతో ఆయన కాంగ్రెస్ లోకి వెళుతున్నారని పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..బీఆర్ యస్ అభ్యర్థుల లిస్ట్ ప్రకటించిన వెంటనే తుమ్మల అనుయాయిలు , స్నేహితులు హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో సమావేశం అయ్యారు. ఆయన భవిష్యత్ వ్యూహంపై తర్జన భర్జనలు జరిగాయి. అందులో పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలపై చర్చ జరిగినట్లు సమాచారం%ా% అయితే కాంగ్రెస్ లో చేరాలని కొంతమంది సూచించారని మరికొంతమంది స్వతంత్ర అభ్యర్థిగా పాలేరు లో పోటీచేయాలని కోరినట్లు తెలుస్తుంది. ఆయన పోటీ చేయాలనీ మాత్రం అందరు ఏకాభిప్రాయానికి వచ్చారు. పార్టీ ఏదైనా పోటీ ఖాయం అనే అభిప్రాయానికి తుమ్మల సైతం వచ్చారు . కాంగ్రెస్ నుంచి ఆయనకు ఆహ్వానం ఉంటె ఆలోచించాలని లేకపోతె పాలేరు లో తన తడాకా చూపించాలనే ఆలోచనలో ఉన్నారు బీజేపీ కూడా ఆయనకు గాలం వేస్తున్నాయి. అయితే జిల్లాలో బీజేపీకి ప్రభావం పెద్దగా లేకపోవడంతో ఆయన సహచరులు సైతం బీజేపీ వెళ్లేందుకు నిరాకరిస్తున్నారు .

## రెండు రోజుల్లో ఖమ్మం తుమ్మల

చిన్న ఆరోగ్య సమస్యతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెండు, మూడు రోజుల్లో ఖమ్మం జిల్లాకు రానున్నారు. టిక్కెట్ రాకుండా తొలిసారిగా ఖమ్మం వస్తున్న సందర్భంలో తుమ్మల వర్గీయులు తమ సత్తా చాటేందుకు ప్లాన్ చేస్తున్నారు. నాయకన్ గూడెం నుంచి తుమ్మలకు భారీగా స్వాగతం పలకాలని, సుమారు 2000 మోటర్ సైకిళ్లు, 1000 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించాలని మాజీ మంత్రి తుమ్మల వర్గీయులు, అనుచరులు ఆలోచిస్తున్నారు. నాయకన్ గూడెంలో స్వాగతం ఏర్పాట్లు చేసి, అక్కడ నుంచి కూసుమంచి మీదగా వరంగల్ క్రాస్ రోడ్డ్, ఖమ్మం వరకు ర్యాలీని నిర్వహించాలని అనుకుంటున్నారు. కూసుమంచిలో సభను ఏర్పాటు చేసి అక్కడే సీఎం కేసీఆర్ కు అల్టిమేటం జారీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. అలాగే పార్టీ మారే విషయం, పోటీ చేసే విషయంపై క్లారిటీ ఇవ్వాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది.



## సీనియర్ నాయకుడికి అవమానమేనా..?

సీనియర్ మంత్రిగా ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో కీలకంగా వ్యహరించి అభివృద్ధి ప్రదాతగా నిలిచిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడం పట్ల ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయన వర్గీయులు మండిపడుతున్నారు. పెద్దాయనను అవమానించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తుమ్మల నాగేశ్వరరావు ఇప్పటికైనా కేసీఆర్ మాటలు నమ్మకుండా తను స్వంత నిర్ణయం తీసుకోవాలని, భవిష్యత్ కు ఉపయోగపడే నిర్ణయం తీసుకోవాలని జిల్లాలోని తుమ్మల అనుచరులు, అభిమానులు కోరుతున్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేయకపోతే రాజకీయ భవిష్యత్ మసకబారిపోతుందని, అందుకే కచ్చితంగా పోటీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## అత్యవసర సమావేశమైన తుమ్మల అనుచరులు

బీఆర్ యస్ అభ్యర్థుల ప్రకటన ఆపార్టీలో ప్రకంపనలు సృష్టిస్తుంది. టికెట్ దక్కని అనేకమంది నేతలు పార్టీ వీడేందుకు సిద్దపడుతున్నారు. బీఆర్ యస్ నేత సీఎం కేసీఆర్ వైఖరిపై భగ్గుమమంటున్నారు .ప్రధానంగా ఖమ్మం జిల్లాలోని మాజీ మంత్రి తుమ్మల అనుచరులు మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఒక ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో సమావేశం అయ్యారు . నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన సుమారు 250 మంది తుమ్మల అభిమానులు ఈసమావేశానికి హాజరైయ్యారు. తుమ్మలకు టికెట్ ఇవ్వకపోవడాన్ని సమావేశంలో ప్రసంగించిన నేతలు తీవ్రంగా ఖండించారు. గత ఎన్నికల్లో తుమ్మల ఓటమి ఎలా జరిగిందనేది తెలిసిన సీఎం కేసీఆర్ తుమ్మలకు టికెట్ నిరాకరించడాన్ని తప్పు పట్టారు. కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచి పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యే కందాల కు తిరిగి టికెట్ ఇవ్వడంపై వారు భగ్గుమన్నారు. కేవలం రెండు సంవత్సరాల కాలంలోనే పాలేరు నియోజకవర్గానికి తుమ్మల చేసిన అభివృద్ధిని, సేవలను కొనియాడారు. కందాల ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి పనులు ఏమిలేవని వారు పేర్కొన్నారు. పాలేరులో తుమ్మలకు టికెట్ నిరాకరించడం పెద్ద తప్పిదనమని,అందుకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నారు. టీడీపీలో ఉన్న తుమ్మల సీఎం కేసీఆర్ ఆహ్వానం మేరకు నాడు టీఆర్ యస్ లో చేరిన విషయాన్నీ గుర్తు చేశారు. అలాంటి వ్యక్తికి టికెట్ నిరాకరించి అవమానపరచడాన్ని వారు జీర్ణించుకోలేక పోతున్నారు . అనేక సందర్భాల్లో పార్టీ అవమానించినప్పటికీ కేసీఆర్ కు ఇచ్చిన మాట కోసం తుమ్మల నిలబడ్డారని వారు పేర్కొన్నారు. అయినప్పటికీ తుమ్మలను పక్కన బెట్టడంపై బీఆర్ యస్ కార్యకర్తలు, తుమ్మల అనుయాయిలు మండిపడుతున్నారు.

## కాంగ్రెస్‌లోకి వెళ్లాలని తీర్మాణం

పాలేరు నియోజకవర్గంలోని ఓ పంక్షన్ హాలో సమావేశమైన కార్యకర్తలు, నాయకులు తుమ్మల నాగేశ్వరరావు భవిష్యత్ కార్యచరణపై పలువురు మాట్లాడారు. నేటి రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఒక్కటే బీఆర్ఎస్ ను దెబ్బతీయగలదని, ఆ పార్టీ నుంచి తుమ్మల పోటీ చేసే భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని, అందుకే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచి సీఎం కేసీఆర్ కు రిటర్న్ గిఫ్ట్ పంపించాలని తుమ్మల అభిమానులు నిర్ణయించారు. ఈ మేరకు ఏకగ్రీవ తీర్మాణం చేశారు. తుమ్మల ఏ నిర్ణయం తుసుకున్న ఆయన వెంట నడుస్తామని వారు ముక్త కంఠం తో నినదించారు . సమావేశంలో ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం,కూసుమంచి, నేలకొండపల్లి మండలాల నుంచి అభిమానులు హాజరైయ్యారు. మద్ది మల్లారెడ్డి, శాఖమూరి రమేష్, బండి జగదీష్, జొన్నల గడ్డ రవి, వెన్నపూసల సీతారాములు, మాదాసు ఉపేందర్, ఇంటూరి పుల్లయ్య, బారీ వీరభద్రం, రాందాసు తదితరులు పాల్గొన్నారు.